కర్నూలు | నంద్యాల వార్త

15 మే , 2024 బుధవారం పేజీలు 4

ఉరుకుంద ఈరన్నస్వామి సన్నిధిలో.. టీజీ భరత్

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఉరుకుంద ఈరన్నస్వామి వారి ఆలయాన్ని కర్నూలు టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి టి.జి.భరత్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయంలో స్వామివారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆయనకు ఆలయ అధికారులు, పూజారులు శాలువా, పూలమాలలు వేసి సన్మానించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ..

కౌతాళం రూరల్, మే14, ప్రభాతవార్త;
ఎన్నికలు సజావుగా జరిగాయన్నారు. జూన్ 4వ తేదీ తర్వాత కూటమి ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు. చంద్రబాబు నాయుడు సీఎం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా వాణిజ్య విభాగం ఉపాధ్యక్షుడు పెండ్యాల భరద్వాజశెట్టి, రవితేజశెట్టి, ఉరుకుంద క్లస్టర్ ఇన్‌చార్జి కొట్రేష్‌గౌడ్, ఉరుకుంద సర్పంచ్ సురేంద్ర, హనుమంతు, పరుసాని, ఉప్పర రాజు, ఎంపీటీసీ రాజు, బుజ్జి. బుల్లి విజయ్, మైనార్టీ నాయకులు హుసేన్‌దాదా, గాజుల వీరేంద్ర, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

భారీ భద్రత నడుమ.. స్ట్రాంగురూంలోకి.. ఈవియంలు..!

- సీల్ వేయిస్తున్న కలెక్టరు

నంద్యాల, మే 14,ప్రభాతవార్తప్రతినిధి
సార్వత్రికల ఎన్నికలు సోమవారము రాత్రి 10గంటలకు ముగియడముతో ఈవియంలను కలెక్టరు నేతృత్వంలో బారీ భద్రత మడుమన స్ట్రాంగు రూంలోకి చేర్పించారు. 2024 సార్వత్రిక ఎన్నికలు4వ విడత దేశ వ్యాప్తంగా మే 13న నిర్వహించారు అందులో బాగంగా ఎపిలో పార్లమెంటుకు, అసెంబ్లీకి ఒకే సారి ఎన్ ్నికలు నిర్వహించారు. అందులో బాగంగా నంద్యాల జిల్లాలోని 6అసెంబ్లీ నియోజ్క వర్గాలకు ఎన్నికులు జరిగాయి. ఈవియంలు మొరాయించడముతో పోలింగు అనుకున్న సమయంలో కంటే 4గంటలు అలశ్యంగా ముగిసింది. రాత్రి 10గంటల వరకు పోలింగు కొనసాగించి. దీనితో జిల్లా వ్యాప్తంగా 77 శాతము పొలింగు నమోదు అయినట్లు కలెక్టరు శ్రీనివాసులు చెప్పారు. అయితే ఈవియంలను భద్ర పరచడానికి నిర్ణయించుమని అర్‌జియం ఇంజనీరింగు,శాంతిరాం మెడికల్ కాలేజిలో చేర్చడానికి రాత్రి 11గంటలు పట్టిందని అంటున్నారు. అయితే 10గంటల సమ యంలో ఎన్నికల విదులుకు ఏర్పాటు చేసిన మహిలా సిబ్బంది కూడా చాలా శ్రమించారు. జిల్లాలోని అళ్లగడ్డలో పోలింగు ముగిసే సమయానికి అక్కెడ 83.12శాతము, శ్రీశైలంలో 81.70శాతము, నందికోట్కూరులో 81.69శాతము, నంద్యాలల్లో75శాతము, బనగాన పల్లెలో 82.29శాతము, డోన్‌లో 82.91శాతము ఓట్లు పోల్ అయ్యాయని కలెక్టరు దృవీ కరించారు.కేవలము నంద్యాల నియోజక వర్గం మాత్రమే తక్కువ శాతము నమోదు కాగటి మిగతా 5నియోజక వర్గాల్లో 81నుండి 82శాతము దాటిందని అయన చెప్పారు.

బ్యాలెట్ బాక్స్‌ల్లో.. నాయకుల భవితవ్యం..!

- పటిష్ట భద్రత మధ్య స్ట్రాంగ్ రూంలలో భద్రం
- మే 4 కౌంటింగ్ వరకు ఉత్కంఠ
- స్ట్రాంగ్ రూముల వద్ద నాయకుల ఏజెంట్లు కాపల
- గెలుపు ఓటమి పూర్తిస్థాయిలో అందని అంచనాలు

ర్ట్రాషంలో సార్వత్రిక ఎన్నికల పోలింగ్ పూర్తయింది.. ఇక ఫలితాలు రావడం తరువాయి.. ఫలితాలు రావడానికి 20 రోజులు సమయం ఉంది.. జూన్ 4వ తేదీన వచ్చే ఫలితాల కోసం.. గల్లీ నాయకుల నుంచి ర్ట్రాష నాయకులు వరకు అందరూ చాలా ఉత్కంఠగా ఎదురుచూస్తున్నారు. పోలింగ్ జరిగిన ఈవీఎంలలో వారి భవితవ్యం భద్రపరచబడి ఉంది, వాటిని స్ట్రాంగ్ రూంలలో భద్రం చేశారు. దీంతో అందరి దృష్టి ఈవీఎంలపైనే ఉంది.

కర్నూలు, మే 14, ప్రభాతవార్త :
రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటుకి ఉద్దేశింపబడిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సోమవారం పూర్తయింది. గతంలో ఉదయం ఏడు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు జరిగే పోలింగ్‌ను ఎండలు ఎక్కువగా ఉన్న అన్న కారణంగా ఒక గంట పొడిగించి, సాయింత్రం 6 గంటల వరకు ఎలక్షన్ కమిషన్ పోలింగ్ జరిపింది. అయితే కర్నూలు జిల్లాలో పోలింగ్ రాత్రి పది గంటల వరకు సాగింది. పోలింగ్ 10 గంటల వరకు సాగితే అక్కడి ఈవియం మిషన్లను వీవీ ప్యాట్లను క్రమ పద్ధతిలో సీల్ చేయటానికి మరో గంట పైనే సమయం పట్టింది. అలా జిల్లాలో సాయంత్రం 6 గంటలకు పోలింగ్ ముగిసిన కేంద్రాలు చాలానే ఉండగా, కొన్నింట మాత్రం రాత్రి 10 గంటల వరకు జరిగింది. పోలింగ్ పూర్తి అయిన తర్వాత జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నుంచి ఈవీఎంలను కర్నూలు నగర శివారులలోని రాయలసీమ యూనివర్సిటీకి తరలించారు. అక్కడ ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూములలో వాటిని భద్రపరిచారు.

కర్నూలు జిల్లా లో గతంతో పోలిస్తే ఈ దఫా పోలింగ్ శాతం బాగా పెరిగింది. గతంలో 68% ఉన్న పోలింగ్ ఈసారి 75.83 శాతంగా నమోదయింది. కర్నూలు నియోజకవర్గం 63.87% పోలింగ్‌తో తక్కువ పోలింగ్ జరిగిన కేంద్రంగా నిలిచింది. పోలింగ్ పర్సంటేజ్ వివరాలు ఇలా ఉన్నాయి.

• వివరాలు 2లో

నాలుగురోజుల్లో.. నైరుతి రుతుపవనాలు రాక..!

- తెలుగు రాష్ట్రాల ప్రజలకు బిగ్ అలర్ట్

నంద్యాల విద్య, మే 14, ప్రభాతవార్తః
భిన్నవాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటున్న ప్రజలకు ఐఎండి వాతావరణశాఖ శుభవార్త చెప్పింది. మరో నాలుగు రోజుల్లో నైరుతి రుతుపవనాలు అండమాన్ తీరాన్ని తాకుతాయని తెలిపింది. మరోవైపు ద్రోణి ప్రభావంతో నాలుగు రోజుల్లో కొన్ ్నచోట్ల పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తాయని అక్కడడక్కడ తేలికపాటి నుండి మోస్తారు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతవరణశాఖ తెలుపుతుంది. రాయలసీమలో ఎక్కువగా ఈప్రభావం చూపే అవకాశం ఉందని తెలుస్ో్తంది. వర్షాభావ పరిస్థితుల వల్ల రైతులకు ఎలాంటి నష్టం కలుగకుండ చూడాలన్నారు. వర్షాల ప్రభావంతో ప్రజలకు వడగాలుల నుంచి ఉపశమనం లభించనుంది. రాష్ట్రంలో ఏప్రిల్ నెలాఖరు వరకు 45 డిగ్రీల వేడిమితో నంద్యాల ప్రజలు విలవిలలాడిపోయారు. ఉపరిత అవర్తన ప్రభావంతో నాలుగు రోజుల్లో నైరుతి రుతుపవనాలు రాకతో రాష్ట్రవా ్యప్తంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ అధికారులు తెలుపుతున్నారు.

రాయలసీమ యూనివర్సిటీలో.. ఈవీఎంలు..!

: మూడంచెల భద్రత ఏర్పాట్లు
: సీసీ కెమెరాల ద్వారా 24 గంటల పర్యవేక్షణ
: జిల్లా కలెక్టర్‌జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన

కర్నూలు, మే 14, ప్రభాతవార్త :
సార్వత్రిక ఎన్నికలకు సంబంధించిన ఈవీఎంలను గట్టి బందొబస్తు నడుమ రాయలసీమ యూనివర్సిటీలో మూడంచెల భద్రతతో భద్రపరచడంతో పాటు నిత్యం సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన పేర్కొన్నారు. మంగ ళవారం రాయలసీమ యూనివర్సి టీలోని ఇంజనీరింగ్ బ్లాక్, లైఫ్ సైన్స్ బ్లాక్, లైబ్రరీ బ్లాక్ లలో 8 అసెంబ్లీ నియోజక వర్గాలకి సంబంధించిన ఈవీఎం లను జనరల్ అబ్జర్వర్లు జాఫర్, మీర్ తారీఖ్ ఆలీ,పంకజ్ కుమార్, రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో జిల్లా కలెక్టర్/జిల్లా ఎన్నికల అధికారి డా జి.సృజన స్ట్రాంగ్ రూమ్ ల్లో భద్రపరచి సీల్ వేయించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మే 13 వ తేది పోలింగ్ ప్రక్రియ పూర్తైన అనంతరం 8 నియోజకవర్గాల ఈవిఎంలను రాయలసీమ యూనివర్సిటీలోని రిసెప్షన్ సెంటర్ కు తీసుకొని రావడం జరిగిందని, తదనంతరం 8 అసెంబ్లీ నియోజకవర్గాలకి సంబంధించి వచ్చిన ఈవిఎంలు అన్నిటిని జాగ్రత్తగా సంబ ంధిత స్ట్రాంగ్ రూమ్ లలో కేంద్ర బలగాల గట్టి బందొబస్తు నడుమ పకడ్బందీగా భద్రపరచడం జరిగిందన్నారు. కర్నూలు, ఆదోని అసెంబ్లీ, పార్లమెంట్ కి సంబంధిం చిన ఈవిఎం యంత్రాలను లైఫ్ సైన్స్ బ్లాక్‌లో భద్రపరచడం జరిగిందన్నారు..

కోడుమూరు, ఎమ్మిగనూరు, ఆలూరు, పాణ్యం అసెంబ్లీ, పార్లమెంట్ కి సంబంధించిన ఈవిఎం యంత్రాలను ఇంజనీరింగ్ బ్లాక్ లో భద్రపరచడం జరిగిందన్నారు..మంత్రాలయం, పత్తికొండ అసెంబ్లీ, పార్లమెంట్ కి సంబంధించిన ఈవిఎం యంత్రాలను లైబ్రరీ బ్లాక్ లో భద్రపరచడం జరిగిందన్నారు.. కర్నూలు, కోడుమూరు, ఎమ్మిగనూరు, మంత్రాలయం అసెంబ్లీ, పార్లమెంట్ కి సంబంధించిన ఈవిఎం యంత్రాలను జనరల్ అబ్జర్వర్ జాఫర్, జిల్లా కలెక్టర్ డా జి.సృజన పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచారు.ఆలూరు, పత్తికొండ, ఆదోని అసెంబ్లీ, పార్లమెంట్ కి సంబంధించిన ఈవిఎం యంత్రాలను జనరల్ అబ్జర్వర్ మీర్ తారీఖ్ ఆలీ, ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచారు.పాణ్యం అసెంబ్లీ, పార్లమెంట్ కి సంబంధించిన ఈవిఎం యంత్రాలను జనరల్ అబ్జర్వర్ పంకజ్ కుమార్, జాయింట్ కలెక్టర్, పాణ్యం అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి నారపురెడ్డి మౌర్య పొలిటికల్ పార్టీల ప్రతినిధుల సమక్షంలో స్ట్రాంగ్ రూమ్ లో భద్రపరిచారు.స్ట్రాంగ్ రూములలో భద్రపరచిన ఈవీఎం లకు మూడంచెల భద్రతతో ఏర్పాట్లు చేయడంతో పాటు సీసీ కెమెరాల ద్వారా నిత్యం పర్యవేక్షించడం జరుగుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.. కార్యక్రమంలో జనరల్ అబ్జర్వర్లు జాఫర్, మీర్ తారిఖ్ అలీ, పంకజ్ కుమార్, పాణ్యం రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, కర్నూలు రిటర్నింగ్ అధికారి, కర్నూలు నగర పాలక సంస్థ మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని రిటర్నింగ్ అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కోడుమూరు రిటర్నింగ్ అధికారి, కర్నూలు ఆర్డీఓ శేషి రెడ్డి, పత్తికొండ రిటర్నింగ్ అధికారి, ఆర్డీఓ రామలక్ష్మి, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి, మంత్రాలయం రిటర్నింగ్ అధికారి మురళి, ఆలూరు రిటర్నింగ్ అధికారి రాము నాయక్, రాజకీయ పార్టీల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో ఎన్డియే ప్రభుత్వం.. అధికారంలోకి రాబోతుంది..!

- టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి

కర్నూలు న్యూసిటి, మే 14, ప్రభాతవార్తః
రాష్ట్రంలో తెలుగుదేశం, బిజెపి, జనసేన ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాబోతుందని నిన్నజరిగిన ఎన్నికల సరళిని బట్టి తేటతెల్లమైందన్నారు. పోలింగ్ జరిగిన తీరు ప్రజాస్పందనను బట్టి చుస్తే రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి ఐదు సంవత ్సరాల కాలంలోన కొనసాగించిన అప్రజాస్వామిక పాలనపై ప్రజలు తమ ఓటు ద్వారా బుద్ది చెప్పారని టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం జిల్లా టిడిపి పార్టీ కార్యాలయంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లుతో కలిసి మీడియాతో మాటా ్లడుతూ ఎన్నికల ప్రక్రియ ప్రారంభమయినప్పటి నుండి నేటి వరకు టిడిపి, జనసేన, బిజెపి పార్టీలకు అన్నివిధాల సహాయ సహకారాలు అందించి ఎప్పటి కప్పుడు వైసీపీ ప్రభుత్వం చేస్తున్న అరాచక, అప్రజాస్వామిక విధానాలు తెలుపుతూ ప్రజల్లో ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకత గురించి ప్రతిపక్ష పార్టీలకు, ప్రజలకు తెలుపుతూ ప్రతిపక్ష పార్టీలను అప్రమత్తం చేసిందుకు మీడియా ప్రతినిధులకు పేరు పేరునా కర్నూలు జిల్లా టిడిపి పార్టీ తరుపున కృతజ్ఞతలు తెలిపారు. వైసీపీ నాయకులు తమకు వ్యతిరేకంగా తీర్పురాబోతుందని ప్రజలను ఓటింగ్‌లో పాల్గొనకుండా చేసేందుకు దాడులకు దిగారని అయినా ప్రజల సహకారంతో తెలుగుదేశం పార్టీ వారు ధీటుగా ఎదుర్కొని వారి కుట్రలను భగ్నం చేశారని ఇది ప్రజావిజయంగా చెప్పవచ్చన్నారు. జగన్ ప్రభుత్వ రాక్షస పాలన జూన్ 4వ తేదితో ముగిసిపోతుందని చంద్రబాబు నాయుడు తిగిరి ముఖ్యమంత్రిగా రాష్ట్రాభివృద్ధికి కంకణబద్దులు కానున్నారని తెలిపారు. కర్నూలు జిల్లాలో 7 అసెంబ్లీ స్థానాలు, ఒక పార్లమెంటు గెలువబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. గత ఐదు సంవత ్సరాలుగా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం పార్టీ చేసిన పోరాటాలకు ప్రజలు మద్దతు పలికారని ముఖ్యంగా మహిళలు చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలను నమ్మి ముందుకు వచ్చి ఉదయం 6.30 గంటలకే పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారని గతంలో ఎన్నడు లేని విధంగా రాత్రి 10 గంటల వరకు క్యూలైన్లలో ఉండి తమ ఓటు హక్కును వినియోగించుకున్నారన్నారు. జగన్ పథకం మే 6వ తేదిన పోస్టల్ బ్యాలెట్‌తోనే ప్రారంభమయిందని ఇక నిన్న ఇచ్చిన ప్రజల తీర్పు కూడ అనుకూలంగా ఉందని చంద్రబాబు నాయుడు ప్రజలకు ఇచ్చిన హామిల అమలు కోసం కృషిచేస్తారని తెలిపారు. ఈకార్యక్రమంలో పార్టీ నాయకులు కె నాగేంద్రకుమార్,చంద్రశేఖర్, జె.తిరుపాల్‌బాబు, సోమిశెట్టి నవీన్, పి హనుమంతరావు చౌదరి, ముంతాజ్, సత్రం రామకృష్ణుడు, పి రవికుమార్, రాజుయాదవ్, కురువ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తెలుగుదేశం పార్టీని ఆదరించిన..
ప్రతి మైనార్టీ సోదరుడుకి ప్రత్యేక అభినందనలు

: శ్రీశైలం నియోజకవర్గంలో టిడిపి గెలుపు ఖాయం
: 6వ వార్డు టిడిపి యువ నాయకులు రేడియం నూర్ హర్షం
: ఎన్‌డిఏ కూటమితోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం
: టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డికి కృతజ్ఞతలు

ఆత్మకూరు మే14,ప్రభాతవార్త:
శ్రీశైలం నియోజవకర్గంలో సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని ఆదరించిన ప్రతి మైనార్టీ సోదరి సోదరిమణులకు పట్టణానికి చెందిన 6వ వార్డు టిడిపి యువ నాయకులు రేడియం నూర్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. మంగళవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో ఎన్‌డిఏ కూటమితోనే నియోజకవర్గం అభి వృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖరరెడ్డి గెలుపుకు కృషి చేసిన ప్రతి మైనార్టీ కుటుంబానికి పేరు పేరున ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. ఈ సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి పార్టీని ఆదరించి అత్యదిక మెజార్టీతో బుడ్డా రాజశేఖరరెడ్డిని గెలిపించుకునేందుకు పాటుపడిన ప్రతి నాయకుడుకి, కార్యకర్తలకు రుణపడి ఉంటానని తెలియజేశారు. రాజన్న ఆశీస్సులతో రాజకీయంగా ముందుకు వెళ్తున్న నాకు అన్ని విదాలుగా మైనార్టీ నాయకుడిగా ప్రత్యేక గుర్తింపు ఇవ్వడం హర్శించదగ్గ విషయమని అన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే మైనార్టీల సంక్షేమం మరింత అభివృద్ధి చెంతుందని వివరించారు.

రెండు బైకులు ఢీ..
ఒకరు మృతి..

: మరొకరికి గాయాలు..

తుగ్గలి,మే 14,ప్రభాతవార్త :
మండల పరిధిలోని రాంపల్లి గ్రామ సమీపాన లడ్డయ్య మిట్ట వద్ద అదుపుతప్పి రెండు బైకులు ఎదురెదురుగా ఢీకొ న్నాయి.ఈ ప్రమాదంలో రాంపల్లి గ్రామానికి చెందిన బావిగడ్డ రమేష్(22) అక్కడికక్కడే మృతిచెందాడు. అలాగే అదే గ్రామానికి చెందిన ఎర్రబాటి నాగరాజుకు తీవ్రంగా గాయా లైనట్లు స్థానికులు తెలిపారు. ప్రమాద సంఘటన తెలుసు కున్న గ్రామస్తులు హుటా హుటిన సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని చూసి రోధిస్తున్న కుటుంబ సభ్యు లను ఓదార్చారు. గాయపడిన నాగరాజును హుటాహుటిన అత్యవసర చికిత్స నిమిత్తం కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలు సుకున్న తుగ్గలి ఎస్ఐ మల్లికార్జున అక్కడికి చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. దీంతో ఆగ్రామంలో విషాద చాయలు అలుముకున్నాయి.

ఆత్మకూరు ఎస్‌బిఐ మెయిన్‌బ్రాంచ్ సేవలు ఎక్కడికో...!?

: మరో చోట బ్యాంకు ఏర్పాటు చేసేందుకు కసరత్తు ప్రారంభం
: 1964లో బ్యాంకు కోసం స్థలంను ఇచ్చిన కుటుంబం మొమిన్
: 60సంవత్సరాలలో మరో చోటికి బ్యాంకు ఎందుకు మార్పూ
: 6 సంవత్సరాలు లీజు గడువు ఉన్నప్పటికి టెండర్లతో అలజడి
: ఖాళీ చేసే ముందు యాజమానికి ఎలాంటి నోటీష్‌లు ఇవ్వకుండానే ప్రకటనలు
: ఆహ్లాదకరమైన వాతవరణం పార్కింగ్‌కు విశాలమైన స్థలం
: ఇలాంటి స్థలం మరోచోట ఎక్కడా దొరకదు
: ఇప్పటి వరకు సర్వే నెంబరులు 477-ఏ1 భవనంలోనే ఎస్‌బిఐ సేవలు

ఆత్మకూరు మే14,ప్రభాతవార్త: ప్రభుత్వ బ్యాంకు రంగాలలో ఖాతాదారులకు ఎంతో మందికి సేవలు అందించి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు వ్యాపారులు రైతులు ఇతర ఖాతాదారులు లావదేవీలు నడిపేందుకు ఎస్‌బిఐ బ్యాంకు సేవలు ఎంతో ఉపయోగకరంగా వినియోగించుకుంటు వచ్చారు. 1964 సంవత్సరంలో మొట్టమొదటి సారి ఎస్‌బిఐ బ్రాంచ్ సేవలు ఖాతాదారులకు అందించేందుకు బ్యాంకు ఏర్పాటు కోసం కొందరు స్థలం కోసం అన్వేషణ చేసి అప్పటి బ్యాంకు అధికారులు పట్టణానికి చెందిన మొమిన్ నదిముల్లా అనే వ్యక్తి ఆత్మకూరు ప్రాంత ప్రజలకు బ్యాంకు సేవలు అందించాలనే లక్ష్యంతో ఇంజనీరింగ్ ప్లానింగ్‌తో కట్టించి ఇవ్వడం జరిగింది. దాదాపుగా 60 సంవత్సరాల నుంచి కేజిరోడ్డుపై ఖాతాదారులకు సేవలు అందించేందుకు ముందుకు వెళ్లారు. ప్రస్తుతం ఈ బ్యాంకు 8,200 చదరపు అడుగులు ఉంటుంది. ఖాతదారులకు విశాలమైన పార్కింగ్, ఆహ్లాదకరమైన వాతవరణం కలిగి ఉంది. ప్రస్తుతం ఈ మెయిన్ బ్రాంచ్ సేవలు మరో చోటికి మార్పూ చేసేందుకు ఇటివలే కాలంలో బా ంకు అధికారులు ప్రకటనలను కల్లముందరనే చూస్తున్నాము. గతంలో ఈ బ్యాంకు సేవలో ఖాతదారులు దాదాపు 80వేలకు పైగా ఉన్నట్లు సమాచారం. ఒక్కప్పుడు కర్నూలు ఉమ్మడి జిల్లాలోనే అతి పెద్దబ్యాంకు ఆత్మకూరు ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్ అని చెప్పవచ్చు. అసలు ఎందుకు ఈబ్యాంకును మార్పూ చేస్తున్నారు. ఖాతదారులకు పార్కింగ్ కస్టలు తప్పవా ఇప్పుడు కొన్ని ప్రభుత్వ బ్యాంకులు రోడ్డులపైన ట్రాఫిక్ అంతరాయం అధికంగా ఉన్నప్పటికి అని తెలిసిన బ్యాంకు అధికారులు మరోక నిర్ణయం ఎలా తీసుకుంటున్నారనే విషయం బయటికి పొక్కడం లేదు. కనీసం బ్యాంకు కట్టించిన యజమానికి ఎలాంటి నోటీష్‌లు ఇవ్వకుండానే బ్యాంకు ఖాళీ చేస్తున్నట్లు మరో చోట బ్యాంకు భవనం ఏర్పాటు కోసం 2,500ల చదరపు అడుగుల భవనం కావలని ఇటివలే కాలంలో ఎస్‌బిఐ బ్యాంకు అధికారుల ప్రకటనలు వస్తున్నాయి. ఎన్నో సంవత్సరాల నుంచి ఎస్‌బిఐ సేవలకు రుణపడి బ్యాంకు ఖాతాదారులకు అన్ని విదాలుగా మౌళిక వసతులు కల్పించి ప్రజా శ్రేయోస్సు కోసం పాటుపడిన మొమిన్‌కుటుంబం నేటికి బ్యాంకు సేవలోనే నిలచి ఉందని చెప్పవచ్చు. సర్వే నెంబరు 477-ఏ1లో ఇంటి నెంబరు 1-87లో ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్‌శాఖ సేవలు నేటికి ఖాతదారులకు సేవలు అందిస్తునే ఉన్నారు. మరో నాలుగేళ్లు అగ్రిమెంట్ ఉన్నప్పటికి బ్యాంకు అధికారుల వెనుకాల దాగిఉన్న రహస్యం ఏమిటో ఖాతదారులలో గుసగుసలు మొదలైయ్యాయి. అసలు ఎందుకు ఈ బ్రాంచ్ మరెక్కడికో మార్పూ చేయాలని అనుకుంటున్నారు. మార్పూ చేస్తే కేజి రోడ్డుపై అందిన సేవలు మరోచోట ఖాతదారులకు అందుతాయా లేక కనుమరుగుపుతాయా అనే విషయం బ్యాంకు ఖాతదారులకు ప్రశ్నార్థకంగా మారిందని చెప్పవచ్చు.
ఈ విషయంపై ఆత్మకూరు ఎస్‌బిఐ మెయిన్ బ్రాంచ్ చీఫ్ మేనేజర్ పవన్‌కుమార్‌ను ప్రభాతవార్త వివరణ కోరగా.. బ్యాంకు మార్పూ చేసేందుకు ఇది వరకే ఎస్‌బిఐ ప్రధాన బ్రాంచ్ కార్యాలయం నుంచి ప్రకటనలు ఇవ్వడం జరిగిందని వివరించారు. ప్రస్తుతం ఉన్న బ్యాంకును మరోకచోటికి మార్పూ చేస్తున్నారా అని ఎస్‌బిఐ ఛీప్ మేనేజర్ పవన్‌కుమార్‌ను ప్రభాతవార్త అడుగగా వ్యక్తిగత విషయాలు చెప్పాల్సినంతవసరం మీకు లేదంటూ మాట దాటివేయడం జరిగింది.

గంగను భువికి తెచ్చిన మహర్షి భగీరథుడు
– ఘనంగా శ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి

బనగానపల్లె,మే14,ప్రభాతవార్త: కఠోర తపస్సుతో గంగను భువికి తీసుకువచ్చిన మహాఋషి భగీరథ మహర్షి అని బనగానపల్లె నియోజకవర్గ సగర(ఉప్పర) సేవా సంఘం అధ్యక్షులు బుర్రా వెంకటేశ్వర్లు అన్నారు. వైశాఖ శుద్ధ సప్తమి రోజైన మంగళవారం శ్రీశ్రీ భగీరథ మహర్షి జయంతి వేడుకలు బనగానపల్లె పట్టణంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ సర్కిల్ నందు ఆవిష్కరించిన భగీరథ మహర్షి విగ్రహానికి పూలమాలలువేసి పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఇక్ష్వాకు వంశానికి చెందిన సగర చక్రవర్తి మనువడు అయిన భగీరథ మహర్షి తన కఠోర తపస్సుతో గంగను భువికి తీసుకువచ్చాడన్నారు. భగీరథుడు మహాజ్ఞాని అని పరోపకారినికి పెట్టింది పేరని, దీక్షకు, సహనానికి ప్రతిరూపమన్నారు. అందుకే ఎంత కష్టానైన్నా లెక్కచేయకుండా అనుకున్నది సాధించేవారిని భగీరథునితో పోలుస్తారన్నారు. అంతటి జ్ఞాని సగర కులంలో పుట్టడం మనం చేసుకున్న అదృష్టమన్నారు. సగరులంతా ఐక్యంగా ఉండి అన్ని విధాలుగా అభివృద్ధి సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సగర సేవా సంఘం నాయకులు బుర్ర వెంకటేశ్వర్లు, ఉప్పరి సుబ్బారావు, చిందుకూరి సుబ్రహ్మణ్యం, పోలూరు కృష్ణ, నీరుకట్టు చెన్నయ్య, చిందుకూరు సురేష్, లక్ష్మినారాయణ, అంగడి కృష్ణ, నీరుకట్టు దస్తగిరి, శ్రీరాములు, రిటైర్డ్ ఎస్ఐ పుల్లయ్య, కంటెల చెంచయ్య, మధుమోహన్ కృష్ణ, చిందుకూరి నాగరాజు, తులసీశ్వర్, వ ర్రా మద్దిలేటి, చంద్ర, పోతుగంటి కృష్ణ, వర్రా వెంకటరాముడు, విలేకరి సాగర్, సగర బంధువులు పాల్గొన్నారు.

బ్యాలెట్ బాక్స్‌ల్లో.. నాయకుల భవితవ్యం..!

(మొదటి పేజీ తరువాయి) : ఆలూరు 82.77%, ఆదోని 63.51%, మంత్రాలయం 84.51%, ఎమ్మిగనూరు 81.80%, కోడుమూరు 76.50%, పత్తికొండ 84.14%, పాణ్యం 74.09% పోలింగ్ నమోదయింది. కర్నూలు పార్లమెంట్ నియోజకవర్గం జరిగిన పోలీస్ 76.17% నమోదయింది. మొత్తం మీద అన్ని నియోజకవర్గాలలో పోలింగ్ బాగా జరిగింది. ఇరు పార్టీలకు సంబంధించిన ఓటర్లు పెద్ద ఎత్తున పోలింగ్లో పాల్గొన్నారు. దీంతో గెలుపు ఓటములు కూడా చాలా తక్కువ మెజార్టీతో ఉంటాయని అంచనాలు వేస్తున్నారు. అయితే గెలుపు ఓటములు ఎవరికి ఎలా ఎలా ఉంటాయని విషయంపై అంచనాలు లేవు. మొత్తానికి రాజకీయ నాయకుల భవితవ్యం ఈవీఎంలలో భద్రపరచబడింది. ఈవీఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూముల సెక్యూరిటీ పకడ్బందీగా ఉంది.

స్ట్రాంగ్‌రూమ్ భద్రత కోసం 24 గంటలూ సీఐఎస్ఎఫ్ బలగాలను నియమించారు. బలగాల మోహరింపు మాత్రమే కాదు, స్ట్రాంగ్ రూమ్‌ను 24 గంటలు సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తారు. స్ట్రాంగ్‌రూమ్ ముందు భాగంలో కంట్రోల్ రూం కూడా ఏర్పాటు చేసి, దాని భద్రతను పర్యవేక్షిస్తారు. దాని భద్రత కోసం, కేంద్ర బలగాలతో పాటు, రాష్ట్ర పోలీసులను కూడా విధుల్లో మోహరించారు. ప్రతి స్ట్రాంగ్‌రూమ్‌కు భద్రతను నిర్ధారించడానికి, ఒక పోలీసు అధికారి మరియు ప్రభుత్వ అధికారి అన్ని సమయాలలో ఉంటారు.

స్ట్రాంగ్ రూమ్‌కు మూడంచెల భద్రత ఉంటుంది. మొదటి సర్కిల్‌కు సీఐఎస్ఎఫ్ బలగాలు కాపలాగా ఉంటారు. రెండవ సర్కిల్‌లో పోలీసు బృందం, మూడవ సర్కిల్‌లో జిల్లాల కార్యనిర్వాహక దళానికి చెందిన గార్డులను మోహరించి ఉంటారు. ఈ విధంగా ఈవీఎం భద్రతలోకి ప్రవేశించడం అసాధ్యం. కెమెరాలు పర్యవేక్షణ కోసం 24 గంటలు ఆన్‌లో ఉంటాయి కాబట్టి స్ట్రాంగ్ రూమ్ భద్రతలో విద్యుత్ కూడా కీలక పాత్ర పోషిస్తుంది. అందువల్ల నిరంతర విద్యుత్ సరఫరా తప్పనిసరి. అంతే కాక రాజకీయ నాయకుల ఏజంట్లు కూడా తీరచుగా తనిఖీ చేసుకోవచ్చు.

ఘనంగా భగీరథ జయంతి

దేవనకొండ,మే 14,ప్రభాతవార్త : మండల పరిధిలోని తెర్నేకల్ గ్రామంలో భగీరథ జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రతిఏటా వైశాఖ శుద్ధ సప్తమి రోజున సగరులు భగీరథ జయంతిని నిర్వహిస్తారు. ఈ జయంతి వేడుకలకు సంఘం జిల్లా అధ్యక్షుడు సత్యన్న పాల్గొన్నారు. గ్రామంలో ఏర్పాటు చేసిన భగీరథునికి సగరులు పూలమాలలు వేసి పూజలు నిర్వహించారు. భగీరథుడిని ఆయన త్యాగాన్ని స్మరించుకున్నారు. ప్రతి సగరుడు భగీరథున్ని ఆదర్శంగా తీసుకోవాలని జిల్లా అధ్యక్షుడు సత్యన్న అన్నారు. చేయాలనే సంకల్పం, భగీరథుని పట్టుదల ప్రతి సగరునిలో ఉండాలన్నారు. సగరులు ఐకమత్యంగా ఉండి దేనినైనా సాధించగలమనే పట్టుదలతో ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన సగర నాయకులు గద్దం నాగరాజు,బుర్దిన్నే హనుమంతు,ఆదోని రాముడు,కట్టమీద వెంకటేశు తదితరులు పాల్గొన్నారు.

నేడు పత్తికొండ వైసిపి నాయకులు, కార్యకర్తల సమావేశం

తుగ్గలి,మే 14,ప్రభాతవార్త : పత్తికొండ పట్టణంలో వైసిపి పార్టీ కార్యాలయంలో నేడు ఉదయం 9గంటలకు వైసిపి నాయకులు,కార్యకర్తల సమావేశం నిర్వహించడం జరిగిందని దీంతో మండలంలోని అన్ని గ్రామాల వైసిపి నాయకులు,కార్యకర్తలు తరలిరావాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు జిట్టా నాగేష్,సచివాలయ మండల కన్వినర్ ఆర్ హనుమంతులు కోరారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవమ్మ హాజరవుతున్నారని తెలిపారు. దీంతో ఈ సమావేశానికి అన్ని గ్రామాల నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

అభ్యర్థుల భవిష్యత్ ఈవిఎంలలో భద్రం..!

జూపాడుబంగ్లా, మే 14,ప్రభాతవార్త : సార్వత్రిక ఎన్నికల ఘట్టం ముగిసింది. ఎన్నికల నోటిఫికేషన్ నుంచి పోలింగ్ వరకూ నాయకులు, అభ్యర్థులు ప్రజలకు ఎన్నో హామీలు ఇచ్చారు.అది చేస్తాం.. ఇది చేస్తామంటూ వాగ్దానాలు సంధించారు. దీనిపై ఓటర్లు తీర్పు కూడా ఇచ్చేశారు. ఓటరు మహారాజు తీర్పు ప్రస్తుతం ఈవిఎంలలో భద్రంగా వుంది. ఈ తీర్పుపై అటు అభ్యర్థులు, ఇటు నాయకులు మల్లగుల్లాలు పడుతున్నారు. ఆ అభ్యర్థికి ఎక్కువ ఓట్లు వస్తాయంటే..లేదు లేదు ఈ అభ్యర్థికి అంత సీను లేదంటూ వాగ్వాదాలు, వాదనలు,చర్చలూ మొదలైయ్యాయి. నంద్యాల జిల్లా వ్యాప్తంగా 6 అసెంబ్లీ, ఒక పార్లమెంట్ నియోజక వర్గం పరిధిలో ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పోటీలో నిలిచిన అభ్యర్థులు తమ అభ ృష్టాన్ని పరీక్షి ంచుకున్నారు. వీరిలో ఎవ్వరు గెలుస్తారన్నా దానిపై ఇప్పుడు జోరుగా చర్చలు సాగుతున్నాయి. రాజకీయ నాయకులు, విశ్లేషకులే కాకుండా ఉద్యోగ,వ్యాపార వర్గాలు వారు కూడా ఫిదా అయిపోతున్నారు. మా వాడు గెలుస్తాడంటూ ఆనందంలో మునిగి తేలుతున్నారు. బరిలో ఎంత మంది ఉన్నప్పటికి.. కేవలం మూడు పార్టీల మధ్యే ప్రధాన పోటీ జరిగింది. ఇందులోనూ కాంగ్రేస్ పార్టీ పరిస్థితి ఈ ఎన్నికల్లో దయనీయమైంది. వైఎస్ఆర్‌సీపీ, టిడిపీల మధ్యే ప్రధాన పోటీ అని విశ్లేషకులు చెబుతున్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో తామే గెలుస్తామంటే..తామే గెలుస్తామంటూ ఆయా నేతలు చెబుతున్నారు. ఓటింగ్ శాతం ఎక్కువగా జరిగిన ప్రాంతాలను ప్రాతిపదికగా తీసుకుని అభ్యర్థులు గెలుపోటములను అంఛనా వేస్తున్నారు. ఫలితాలపై బెట్టింగ్‌ల జోరందుకున్నాయి. ఏదిఎమైనప్పటికి జూన్ 4 వతేదిన జరిగే ఎన్నికల కౌంటింగ్‌లో ఎవ్వరి భవిష్యత్ ఎంటో తేలనుంది. మరి అందకా వేచి చూడాల్సిందే.!

ఓటు వేయడానికి వస్తూ మృత్యు ఒడికి

ఆలూరు,మే 14,ప్రభాతవార్త : మండల పరిధిలోని మొలగవల్లి కొట్టా గ్రామానికి చెందిన దుగునూరు చిట్టిబాబు(32) తమ సొంత గ్రామానికి ఓటు హక్కు వినియోగించుకోవడానికి వస్తుండగా మార్గ మద్యలో అకస్మాత్తుగా మరణించాడు. దుగునూరు చిట్టిబాబు భార్య ప్రభావతి గత ఏడాది క్రితం మరణించారు. వారికి ఇద్దరు పిల్లలు దుగునూరు సిరి మోక్ష,దుగనూరు సుశాంత్‌లు వున్నారు. తల్లిదండ్రులు ఇద్దరు మరణించడంతో ఇద్దరు పిల్లలు అనాథలుగా మారిపోయారు. సా ్థనిక వైసిపి నాయకుడు రాజు సమాచారంతో ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి తనయుడు చంద్రశేఖర్ ఆ కుటుంబాన్ని పరామర్శించారు. పిల్లలకు అండగా ఉంటామంటూ హామీ ఇచ్చారు. మట్టి ఖర్చులకు ఆర్థిక సహాయం అందించారు. పిల్లలు అనాథలుగా మిగిలిపోవడంతో గ్రామస్తులు కన్నీరు మున్నీరుగా విలపించారు.

ఏపీ గురుకుల ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ చూపిన రంగాపురం విద్యార్థులు

బేతంచెర్ల,మే14,ప్రభాతవార్త: ఆంధ్రప్రదేశ్ గురుకుల పాఠశాలలో 6వ తరగతి ప్రవేశ పరీక్షల ఫలితాల్లో ఆర్ఎస్ రంగాపురానికి చెందిన విద్యార్థులు సత్తా చాటారు. గ్రామంలోని ప్రకృతి విద్యానికేతన్‌లో చదువుతున్న రోహన్ కుమార్‌రెడ్డి 94 మార్కులు, భార్గవి 91 మార్కులు, హేమంత్ కళ్యాణ్ 92 మార్కులు, నాగ మోక్షజ్ఞ 91 మార్కులు సాధించడం జరిగింది. విద్యార్థులు ప్రవేశ పరీక్షల్లో సాధించిన ఫలితాల పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, నిర్వాహకులు, తల్లిదండ్రులు వారిని అభినందించారు. గ్రామీణ ప్రాంతంలో ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులకు ప్రభుత్వం అందించే గురుకుల పాఠశాలలోని మెరుగైన విద్యను మరింత మంది విద్యార్థుల తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకుని వారి పిల్లల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని కోరడం జరిగింది.

మామిడి చెట్లు విరిగిపడి రైతు మృతి

బేతంచెర్ల,మే14,ప్రభాతవార్త: మండల పరిధిలోని బలపాలపల్లె గ్రామానికి చెందిన బెల్లం నారాయణరెడ్డి(40) అనే రైతు 13వ తేది కురిసిన వడగండ్ల వాన సమయంలో మామిడి చెట్లు విరిగి మృతి చెందాడని మృతుడి తల్లి లక్ష్మిదేవి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసినట్లు హెడ్‌కానిస్టేబుల్ మాసుంబాషా మంగళవారం తెలిపారు. వివరాల మేరకు నారాయణరెడ్డి పొలం పనులకు వెళ్లి వస్తుండగా మార్గమధ్యంలో వర్షం రావడంతో తడవకుండా ఉండేందుకు గ్రామానికి చెందిన కృష్ణుడు మామిడి తోటలోని మామిడి చెట్ల కింద నిలబడ్డాడు. అంతలోగా వడగండ్లతో కూడిన వర్షానికి, గాలికి మామిడి చెట్టు పెద్ద కొమ్మ విరిగి తల పై, మెడ పై పడడంతో తీవ్ర గాయాలకు గురయ్యాడు. విషయం తెలుసుకున్న బంధువులు, కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం బేతంచెర్లకు తరలించగా పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు సూచించడంతో కర్నూలుకు తరలించారు. చికిత్స మొదలు పెట్టేలోగానే మృతి చెందాడని వైద్యులు తెలిపినట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. మృతుడికి భార్య పద్మావతి, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఈనెల 16 నుంచి 25 వరకు మూడు ప్రాంతాల విశ్వహిందూ పరిషత్ శిక్షణా శిబిరం

కర్నూలు విద్య, మే 14, ప్రభాతవార్తః

సేవా సురక్ష సంస్కార్...అనే ధ్యేయం వక్యాలను అనుసరిస్తు పనిచేస్తున్న సామాజిక, ధార్మిక సంస్థ విశ్వహిందూ పరిషత్ సంస్థాగతంగా పనిచేసే కార్యకర్తలకు సమాజంలో జరిగే హిందూవులపై జరిగే అన్నిదాడులను, నష్టాలను ఆలయాల ఆస్తుల అక్రమణలను అడ్డుకోవడానికి రక్షించుకోవడానికి తగినంత శిక్షణ అవసరమని అందుకోసం ఈనెల 16వ తేది నుండి 25 వరకు ఉత్తరాంధ్ర, దక్షిణాంధ్ర తెలంగాణ ప్రాంతాల నుండి వచ్చే కార్యకర్తలతో రవీంధ్ర విద్యాసంస్థల అధినేత పుల్లయ్య దాతృత్వంతో లక్ష్మీపురం వద్ద గల రిడ్జ్ పాఠశాల నందు 10 రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఉదయానే యోగ, ఆటలు, దేశభక్తి గీతాలు, సంస్థ యొక్క విధి విధానాలు వంటి వాటిలో శిక్షణ ఇస్తారని కేంద్రీయ క్షేత్ర ప్రాంత అధికారులు ఈశిక్షణా శిబిరంలో మార్గదర్శనం చేస్తారని విశ్వహిందూ పరిషత్ కర్నూలు జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ తెలిపారు. కర్నూలు జిల్లా నుండి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు పాల్గొని ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని ఒక ప్రకటనలో తెలిపారు.

నంద్యాల రూట్‌లో పలు రైళ్లు రద్దు

నంద్యాల విద్య, మే 14, ప్రభాతవార్తః
నంద్యాల కేంద్రంగా ఉన్న గుంటూరు టు గుంతకల్లు రైల్వేమార్గం డబ్లింగ్ పనుల మరమ్మత్తుల రిత్యా ఈనెల 17 నుంచి 31వ తేది వరకు రైళ్ళను రద్దుచేస్తున ్నట్లు రైల్వే ట్రాఫిక్ మేనేజర్ ఏ సురేష్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. మంగళవారం జారీచేసిన ఉత్తర్వుల మేరకు ట్రైన్ నం.17329 మరియు 17330 నంబర్లు గల రైళ్లు హుబ్లి నుండి విజయవాడ వరకు విజయవాడ నుండి హుబ్లి వరుకు వెళ్లె రైళ్ళతో పాటు 17251 మరియు 17252 నంబర్లు గల రైళ్లు గుంటూరు నుంచి నంద్యాల మీదుగా కాచిగూడ వరకు వెళ్లె రైళ్లు మరియు కాచిగూడ నుంచి దోన్ నంద్యాల మీదుగా గుంటూరుకు వెళ్లె రైలును రద్దుచేశారు. వీటితో పాటు గుంటూరు డివిజన్‌లోని మరికొన్ని రైళ్ళను కూడ రద్దుచేస్తున్నట్లు ఆ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

మధ్యవర్తిత్వము ద్వారా పెండింగ్ కేసుల పరిష్కరణ
–సీనియర్ సివిల్ జడ్జి

నందికొట్కూరు,మే 14,ప్రభాతవార్త: పెండింగ్‌లో ఉన్న కేసులను మధ్యవర్తిత్వము ద్వారా పరిష్కరణ చేసుకోవచ్చునని సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని తెలిపారు. మంగళవారం స్థానిక కోర్టు ఆవరణంలో మధ్యవర్తిత్వము ద్వారా కేసులను పరిష్కారించుకోవడం ఎలా అనే అంశంపై సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని మరియు జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి దివ్య ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు కేసులు పరిష్కారం కాలేక భాధపడుచున్న కక్షిదారులు తమ యొక్క కేసులను మధ్వవర్తిత్వము ద్వారా అనగా హైకోర్టు ఏర్పా టు చేసిన ముగ్గురు నా ్యయవాదులను సంప్రదించి వారికి సంభంధించిన కేసులను సదరు నా ్యయవాదులకు తెలిపి ఇరువైపుల వారు చర్చించుకొని రాజీ మార్గమున పరిష్కారించుకోవాలని వారు సూచించారు. కావున కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ కేసులను పరిష్కారించుకోవాలన్నారు. న్యాయవాదులకు మధ్యవర్తిత్వము ద్వారా పెండింగ్ కేసుల పరిష్కరణ గురించి తెలుసుకోవడం మరియు ప్రోత్సాహించడంపై న్యాయస్థాన సంఘటిత మరియు రాజీపథక సంఘ కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆలూరు నియోజకవర్గ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు..

దేవనకొండ,మే 14,ప్రభాతవార్త
మునుపెన్నడు లేనివిధంగా 2024సార్వత్రిక ఎన్నికలకు పెద్దఎత్తున 82.77శాతం ప్రజలు పోలింగ్ బూత్‌లకు కదలివచ్చి ఓటు హక్కు వినియోగించుకుని ప్రజాస్వామ్యాన్ని గౌరవించుకున్న ప్రజలకు,సహకరించిన ముఖ్యంగా వైసిపి నాయకులు,కార్యకర్తలకు ఆలూరు అసెంబ్లీ అబ్జర్వర్,జెసిఎస్ జిల్లా కోఆర్డినేటర్ తెర్నేకల్ సురేంద్రరెడ్డి పేరుపేరున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఎలాంటి గొడవలు లేకుండ ప్రశాంతంగా ఎన్నికలు జరగడం శుభ పరిణామమన్నారు. మొన్న అర్థరాత్రి వరకు పోలింగ్ జరగడం దానికి సహకరించిన పోలింగ్ అధికారులు,పోలీస్ సిబ్బందికి,మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఆలూరు నియోజకవర్గంలో వైసిపి అధినేత,సిఎం జగన్‌మోహన్‌రెడ్డి మీద ఉన్న అత్యంత అభిమానంతో ఎమ్మెల్యేగా బూసినే విరుపాక్షి,ఎంపిగా బివై రామయ్యలకు మంచి మెజార్టీ ఇచ్చిన ఆలూరు నియోజకవర్గ ప్రజలకు పేరుపేరున ప్రత్యేక అభినందనలు తెలిపారు.

స్వతంత్ర అభ్యర్థి పిఎన్ బాబు పై కేసు నమోదు

బేతంచెర్ల,మే14,ప్రభాతవార్త: పట్టణంలోని ఆర్థిక మంత్రి బుగ్గన ఇంటి ముందు రోడ్డు శుభ్రపరుస్తున్న ముద్దవరం జయలక్ష్మమ్మ అనే మహిళ పట్ల పిఎన్ బాబు అతని డ్రైవర్ మరో ఇద్దరు అసభ్యకరంగా ప్రవర్తించారని బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. వివరాల మేరకు పిఎన్ బాబు కారు అతి వేగంగా, అజాగ్రత్తగా నడుపుతూ వస్తుండగా తనకు ప్రమాదం జరుగుతుందని నిదానంగా వెళ్లాలని పిఎన్ బాబు డ్రైవర్‌కు చెప్పగా తన పై పిఎన్ బాబు అతని డ్రైవర్ దాడి చేసి కాలుతో తన్ని అసభ్యకరంగా మాట్లాడారని ఫిర్యాదులో బాధితురాలు పేర్కొన్నట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

బుల్లిపెట్టెలో అభ్యర్థుల భవితవ్యం..

:-ఎన్నికలు ముగిసాయి..ఇక ఫలితాలే తరువాయి..
:-పోలింగ్ ముగిసింది.. టెన్షన్ మొదలైంది..
:-గెలుపు ఓటమిలపై అభ్యర్థుల్లో టెన్షన్..టెన్షన్..
:-గెలుపుపై ఎవరి ధీమా వారిది!
:-ఒకవైపు ఎగ్జిట్ పోల్స్..మరోవైపు స్థానిక సమాచారం..
:-ఉక్కిరి బిక్కిరి అవుతున్న అభ్యర్థులు..
:-ఎన్నికల ఫలితాలపై నేతల అంతర్మథనం..
:-జూన్ 4 దాకా వీడని ఉత్కంఠ..

ఇక కర్నూలు జిల్లాలోని 7 నియోజకవర్గాల వారీగా పోలైన ఓట్లు..ఓట్ల శాతం..

నియోజకవర్గం....	మొత్తం ఓటర్లు....	పోలైన ఓట్లు....	పోలింగ్ శాతం..
కర్నూలు..	2,74,465	1,74,973	63.75
కోడుమూరు..	2,46,632	1,95,181	79.14
ఎమ్మిగనూరు..	2,47,752	2,03,086	81.97
మంత్రాలయం..	2,08,350	1,75,667	84.31
ఆదోని..	2,63,058	1,75,064	66.55
ఆలూరు..	2,58,997	2,09,092	80.73
పత్తికొండ..	2,23,603	1,90,009	84.98

జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో మొత్తం 20,54,563 మంది ఓటర్లు ఉండగా ఇందులో 15,70,007 మంది ఓటింగ్‌ను వినియోగించుకున్నారు..దీంతో జిల్లా మొత్తంగా ఓటింగ్ శాతం 76.42 నమోదైంది..

కోసిగి, మే 14, ప్రభాతవార్త : "అసెంబ్లీ ఎన్నికలకు సంబందించి జరిగిన పోలింగ్‌లో ఓటరు దేవుళ్లు తమ తీర్పులను బులి ్లపెట్టెలో భద్రంగా నిక్షిప్తం చేసారు..గెలుపు..ఓటమి! పోటీ అనా ్నక ఇందులో ఏదో ఒకటి పొందాల్సిందే. అది గెలుపులో కావొచ్చు..ఓటమి కావొచ్చు.. ఇది తప్పని సరిగా ఎదుర్కొవాల్సి న ఫలితం.. అయితే ప్రస్తుతం ఉమ్మడి కర్నూలు జిల్లాలో పోలింగ్ సమరం ముగిసింది.. అమీతుమీ తేల్చుకోవడానికి అభ్యర్థులు శక్తికి మించి శ్రమ పడ్డారు.. నెలన్నరగా అభ్యర్థులు ప్రచారంలో బిజీగా ఉన్నారు.. కంటి మీద కునుక లేకుండా కార్యకర్తలతో సమావేశాలు, ఇంటింటి ప్రచారం, నాయకులతో మీటింగ్‌లు ఇలా సవాలక్ష పనులను చక్కబెట్టారు.. కీలకమైన పోలింగ్ ప్రక్రియ ముగియడంతో ఇక ఫలితాలపై లెక్కలు వేసుకుంటున్నారు అభ్యర్థులు.. మే 13 సోమవారంతో పోలింగ్ ముగిసింది.. కానీ రాజకీయ పార్టీలకు ఇప్పుడే టెన్షన్ మొదలైంది.. పోలింగ్ ప్రశాంతగా ముగియడంతో ఇప్పుడు అందరు జూన్ 4వ తేది కోసం ఎదురు చూస్తున్నా ్నరు.. పోటీ చేసిన అభ్యర్థుల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది.. పార్టీల నాయకులు, కార్యకర్తలు ఓటింగ్ సరళిపై అంచనాలు వేసుకుంటున్నారు.. అంతర్గతంగా చర్చలు సాగిస్తూ గెలుపు ఓటమిలపై అంచనాలకు వస్తున్నారు.. ముఖ్యంగా పలు నియోజకవర్గాల్లో ప్రధాన పార్టీల మధ్య నువా..నేనా అన ్నట్లుగా ఉంది.. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలింగ్ సరళిని విశితంగా గమనించిన అభ్యర్థులు, ఆయా పార్టీల నాయకులు ఎవరికి ఎన్ని ఓట్లు వచ్చే అవకాశం ఉంది.. ఎక్కడెక్కడ ఏ పార్టీకి అధిక ఓట్లు వచ్చే పరిస్థితి ఉంది.. తదితర వివరాలపై ఆరా తీయడం మొదలు పెట్టా ్రు.. ఇలా ఎవరికి వారు లెక్కలు వేసుకుంటూ విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేస్తున్నారు"..

పోలింగ్ ముగిసిందే తడవుగా.. ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఒకటే చర్చలు.. ఎక్కడ ఎవరు గెలుస్తారు..మెజారిటీ ఎంత.. ఎక్కడ చూసినా ఇవే చర్చలు జోరుగా సాగుతున్నాయి..ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 14 నియోజక వర్గాల్లో పోటీ చేసిన అభ్యర్థులు బూత్ స్థాయి సమావేశాలు నిర్వహిస్తూ తమ గెలుపు ఓటమిలపై లెక్కలు వేస్తూ సమీక్షలు నిర్వహించుకుంటున్నారు..ప్రధాన పార్టీలు మాత్రం బూత్‌ల వారీగా పంపిణీ చేసిన తాయిలాలు కిందిస్థాయి కార్యకర్తలకు చేరాయా లేదా అనే అంశంపై కూడా కూపీ లాగుతున్నట్లు తెలుస్తోంది.. గెలుపు ఓటమిలపై ఎవరి ధీమా వారు వ్యక్తం చేస్తున్నప్పటి వారి అభిమానులు బెట్టింగులు సైతం నిర్వహిస్తున్న పరిస్థితులు జిల్లా వ్యాప్తంగా కనిపిస్తునన్నాయి.. ప్రధానంగా ముఖ్య నాయకులు పోటీ చేసిన ప్రాంతాల్లో గెలుపు ఓటమిలు, మెజారిటిలపై బెట్టింగులు వేనుకుంటున ్నట్లు సమాచారం..

ఎగ్జిట్ పోల్స్‌తో దడ:-ఇక పోలింగ్ ముగిసి ఓటింగ్ సరళిపై పరిశీలిస్తున్న వివిధ పార్టీల అభ్యర్థులకు ఎగ్జిట్ పోల్స్ నాయకుల గుండెల్లో దడ పుట్టిస్తున్నా యి..ముఖ్యంగా కొని ్న ఎగ్జిట్ పోల్స్ అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా ఉండగా మరికొన్ని ఎగ్జిట్ పోల్స్ ప్రతిపక్ష నాయకులకు కూడా అనుకూలంగా ఉండటంతో ఈ పరిస్థితి నెలకుంది.. ఈ నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీల మధ్య గందర గోళ పరిస్థితి ఏర్పడిందని చెప్పవచ్చు.. ఎని ్నకల ఫలితాలు జూన్ 4వ తేది వచ్చే వరకు నాయకుల్లో తర్జన భర్జన పడే పరిస్థితులు తప్పేలా లేవు..

గెలుపుపై పార్టీల ధీమా:-ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 14 స్థానాల్లో తమ పార్టీ అభ్యర్థులు గెలుస్తారని, క్లీన్ స్వీప్ చేస్తామని అధికార పార్టీ వైసీపీ నాయకులు ప్రకటిస్తున్న నేపథ్యంలో ఉమ్మడి కూటమి పార్టీలైన తెదేపా, జనసేన, బిజేపిలు కూడా అన్నీ స్థానాల్లో గెలిచి తీరుతామని చెప్పుతున్న పరిస్థితులు ఉన్నాయి. మరోవైపు కాంగ్రెస్ కూడా జిల్లాలో అధిక స్థానాల్లో తాము గెలుస్తామని కాంగ్రెస్ నాయకులు ప్రకటిస్తున్నారు.. దీంతో పోటీలో ఉంటున్న వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు నియోజకవర్గాల్లోని మండలాలు, గ్రామాల వారీగా పోలింగ్ వివరాలను సేకరిస్తున్నారు..

స్ట్రాంగ్ రూమ్‌లలో భద్రంగా బుల్లిపెట్టెలు(ఈవీఎంలు):-ఎన్నికలకు సంబందించిన ఈవీఎం(బుల్లిపెటె ్ట)లు కరూ ్నలు రాయలసీమ యూనివర్సిటికి తరలించారు..ఎని ్నకల విధుల్లో పాల్గొన్న పీవోలు, ఏపీవోలు, ఓపీవోలు తమకు కేటాయించిన ఈవీఎం యంత్రాలను రాత్రి పొద్దుపోయే వరకు స్ట్రాంగ్ రూమ్‌లకు తరలించారు.. జిల్లా ఎని ్నకల అధికారి, కలెక్టర్ డాక్టర్ జి.సృజన ఆధ ్వర్యంలో స్ట్రాంగ్ రూమ్‌లలో వీటిని భద్రపరిచారు.. మూడెంచెల పద్దతిలో స్ట్రాంగ్ రూమ్‌లకు పోలీసులు భద్రత ఏర్పాటు చేసారు..

గిరిజన సంఘాల అభ్యున్నతికి సహకారం

కర్నూలు మే 14, ప్రభాతవార్త : గిరిజన సంఘాల అభ్యున్నతికి, భారతదేశము యొక్క గొప్ప సాంస్కృతిక వారసత్వాన్ని పరిరక్షించ డానికి, పరిరక్షణ ప్రయత్నాలు చేస్తోందని ఆ సంస్థ హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ కార్పొరేట్ వ్యవహారాల ఏవీపీ - వర్టికల్ హెడ్ పునీత్ ఆనంద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంస్థ సామాజిక బాధ్యత, ప్రపంచ లక్ష్యం 'మానవత్వం కోసం పురోగతి' నిబద్ధతలో స్థిరంగా ఉందన్నారు. చెంచు మరియు ఇరుల తెగల సభ్యులను దాని అటవీ ప్రయత్నా లలో భాగం చేయడం, వారిని సంరక్షకులుగా నియమించడం ద్వారా మేము వారి అభ్యున్నతికి, ఆర్థికంగా, సామాజికంగా దోహద పడుతున్నామని తెలిపారు. సమాజంలో సానుకూల మార్పు తీసుకురా వడానికి భాగస్వాములు, కమ్యూనిటీ ఎంగేజ్మెంట్ పై హ్యుం దాయ్ యొక్క నమ్మకాన్ని మా ప్రయత్నా లను నొక్కి చెబుతున్నా మన్నారు. అందులో భాగంగానే కర్నూలులో చెంచు తెగకు చెందిన 150 కుటుంబాలు నివసించే ఐదు గ్రామాలను హెచ్ఎ ఐఎఫ్ గుర్తించి వారికి వ్యవసాయ నైపుణ్యాలు అందించడం, 250 ఎకరాల భూమి లో విస్తరించి ఉన్న ప్రాంతంలో జీవ నోపాధి కల్పన కార్యకలాపాల ద్వారా వారికి సాధికారత కల్పించ డానికి ప్రయత్నిస్తోందని పునీత్ ఆనంద్ స్పష్టం చేశారు. తమిళనాడులోని ఇరుగట్టు కొట్టై లోని ఇరుల తెగ, కర్నూలు లోని చెంచు తెగ వంటి స్థానిక బలహీన గిరిజన సంఘాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. 165 గురుజన కుటుంబాలు హెచ్ ఎంఐఎఫ్ యొక్క సామాజిక కార్యక్రమాల్లో భాగంగా దాని అడవుల పెంపకం ప్రయత్నా లకు సంర్క్షకులుగా చేర్చబడ్డాయని స్పష్టం చేశారు. అంతరించిపోయే దశలో ఉన్న, అంతరించిపోతున్న సాంస్కృతిక కళారూపాల పరి రక్షణకు కూడా తన ప్రయత్నాలను హెచ్ఎంఐఎఫ్ అంకితం చేసింద న్నారు. తమిళనాడులోని కట్టై క్కు ట్టు సంగం థియేటర్, పశ్చిమ బెంగాల్ కు చెందిన సోహ్రాయ్ వాల్ ఆర్ట్, కేరళకు చెందిన గొట్టం వుల్లాల్ డాన్స్, కర్ణాటకకు చెందిన కవండి మేకింగ్ వంటి వాటి పరి రక్షణకు హెచ్ఎంఐఎఫ్ చేస్తున్న ప్రయత్నా లకు నిలువెత్తు నిదర్శనమని పునీత్ ఆనంద్ వివరించారు.

మిత్ర కీటకాలకు ఎఫికాన్ అనువైనది

కర్నూలు మే 14, ప్రభాతవార్త : భారతీయ రైతులకు ఎఫికాన్ సహాయపడుతుంది. లేబుల్ సూచనల ప్రకారం అప్లై చేసి నప్పుడు, పరాగసంపర్కాలతో సహా, లక్ష్యంకాని జీవరాశులు మరియు మిత్ర కీటకాలకు కూడా ఎఫికాన్ అత్యధికంగా అనువైనదని గిరిధర్ రణువ, బిజినెస్ డైరెక్టర్ అగ్రికల్చరల్ సొల్యూషన్స్, బిఎఎస్ఎఫ్ ఇండియా పేర్కొన్నారు. వారు మీడయాతో మాట్లాడుతూ ఆసియా పసిఫిక్ వ్యూహానికి అనుగుణంగా, స్థానిక మార్కెట్ అవసరాల కోసం ప్రత్యేకంగా పరిష్కారాలను బిఎఎస్ఎఫ్ అభివృద్ధి చేస్తోందన్నారు. ప్రతి ఒక్కటి వ్యవసాయంపై ప్రేమ తోనే. భూమిపై అతిపెద్ద పని , కీటకాల నుంచి పంటలను రక్షిం చడం, ఉత్పాదకత పెంచడమే భారీ సవాలును విజయ వంతంగా ఎదుర్కొనేందుకు సహాయపడ టానికి మేము మా నైపుణ్యాన్నివినియోగిస్తామనిసిమోన్ బర్గ్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, బిఎఎస్ఎఫ్ అగ్రి కల్చరల్ సొల్యూషన్స్, ఆసి యా పసిఫిక్ పేర్కొన్నారు. తన యొక్క అంతర్నిహిత గుణాల వల్ల, కొత్త పంట వృద్ధికి కూడా ఎఫికాన్ సుదీర్ఘ కాలం అవశేష నియంత్రణ ఇస్తుంది. రసంపీల్చు కీటకాలను అదుపు చేయడంలో రైతులకు హాయ పడేందుకు ఈ బిఎఎస్ఎఫ్ యొక్క నిబద్ధతను పున రుద్ఘాటిస్తోంది. ప్రత్తి, కూర గాయలు లాంటి అనేక రకాల పంటల్లో చీడ పీడలపై సమర్థ వంతంగా, సుదీర్ఘ కాలం రక్షణ కల్పించేందుకు"ఎఫికాన్" యొక్క ఈ మైలు రాయి ప్రపం చవ్యాప్తంగా రైతు లకు సహాయపడే కీటకనాశిని పోర్టుఫోలియోను అభివృద్ధి చేయా లన్న మా లక్ష్యానికి సపోర్టు చేస్తుందని అంటు న్నారు డా. మార్కో గ్రోజ్‌దానో విక్, సీనియర్ వైస్ ప్రెసిడెంట్, గ్లోబల్ స్ట్రాటజిక్ మార్కెటింగ్, బిఎఎస్ఎఫ్ అగ్రికల్చరల్‌సొల్యూషన్స్."సమర్థవంతమైన, స్థిరమైన పరిష్కారాలను రైతులకు ఇవ్వడం ద్వారా మేము పర్యావరణంపై ప్రభా వాన్నితగ్గిస్తూనే ఆహారం కోసం పెరుగుతున్న డీమాండ్ తీర్చ డానికి వారికి సపోర్టు చేయ గలమని తాము రూఢిపరచుకున్నామన్నారు.

వృధాగా పోతున్న మున్సిపల్ నీరు

: పట్టించుకోని అధికారులు

నంద్యాల విద్య, మే 14, ప్రభాతవార్తః జిల్లా కేంద్రమైన నంద్యాల మున్సిపాలిటిలో తాగునీరు వృధాగా పోతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. నందమూరినగర్‌లోని మెయిన్‌రోడ్డులో రోజుల తరబడి మున్సిపల్ నీరు వృధాగా పోతున్నా అధికారులు పట్టించుకోకపోవడం విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. మంచినీటి పైపులు తప్పుపట్టిపోయినా వాటిని మార్చాలన్న స్పృహా అధికారులకు లేకపోవడం మంచినీరు వృధాగా పోతున్నది కోకొళ్ళలుగా ఉన్నాయి. డ్రైనేజి కాల్వపైనే మంచినీటి పైపులు ఉండడం వల్ల డ్రైనేజి నిండినప్పుడు మురుగునీరు ఆ పైపుల ద్వారా ప్రవహించి ప్రజలు ఆనారోగ్యం పాలవుతున్న సంఘటనలు జరిగాయి. కొన్ని నెలలుగా మంచినీటి పైపులు తుప్పు పట్టినా అధికారులు పట్టించుకోవడం లేదని పట్టణ ప్రజలు వాపోతున్నారు. నీటి పన్ను, ఇంటిపన్ను వేలాది రూపాయలు చెల్లిస్తున్నప్పటికి అధికారులు పట్టించుకోకపోవడం విశేషం. కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్లుసమస్యలు చెప్పినప్పటికి చూస్తాం, చేస్తాం అనే నినాదంతో ముందకు సాగుతున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారులు వెంటనే పట్టణంలో ఎక్కడెక్కడైనా ఏ ప్రాంతంలో అయిన తుప్పు పట్టిన పైపులను మార్చాలని కోరుతున్నారు. సమస్యలు పరిష్కరిస్తారని ప్రజలు ఆశిస్తున్నారు.

ఓటరు మహాశయులకు... ప్రత్యేక కృతజ్ఞతలు

వెల్దుర్తి,మే14,ప్రభాతవార్త : వెల్దుర్తి మండల ఓటరు మహాశయులకు,వైకాపా నాయకులు, కార్యకర్తలు,దివంగత చెరుకులపాడు నారాయణరెడ్డి అభిమానులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.స్థానిక వైకాపా కార్యాలయంలో మంగళవారం రాంమోహన్‌రెడ్డి,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనరవిరెడ్డి ,సచివాలయాల మండల కన్వీనర్ మాజీ జడ్పీటిసి సమీర్‌కుమార్‌రెడ్డి,వైకాపా నాయకులతో కలిసి సమావేశమయ్యారు.మండలంలోని ఆయా గ్రామాల్లో జరిగిన పోలింగ్‌పై నాయకులతో చర్చించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ కంగాటి శ్రీదేవి(అమ్మ)పై నమ్మకంతో తమ ఓటు ద్వార ఆశీర్వదించిన ప్రతి ఒక్కరికి పేరుపేరున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.వైకాపా వైపే ప్రజలు మొగ్గు చూపారన్నారు.ఈ కార్యక్రమంలో వైకాపా యువనాయకులు కంగాటి రాంమోహన్‌రెడ్డి,మండల వైకాపా కన్వీనర్ బొమ్మనర విరెడ్డి,జడ్పీటిసి దాదిపోగు సుంకన్న,సచివాలయాల మండల కన్వీనర్ మాజీ జడ్పీటిసి సమీర్‌కుమార్‌రెడ్డి, నాయకులు రత్నాపల్లి రమణారెడ్డి,బింగిదొడ్డి జగన్‌మోహన్‌రెడ్డి,కొత్తూరు వెంకటేశ్వరరెడ్డి,అల్లుగుండు శ్రీరాంరెడ్డి,నర్సాపురం క్రిషారెడ్డి,బోయినపల్లి అశోక్‌కుమార్‌రెడ్డి,సూదేపల్లి వెంకటేశ్వరరెడ్డి,బోగోలు వెంకటరామిరెడ్డి,భాస్కర్‌రెడ్డి,గుంటుపల్లి జనార్థన్‌రెడ్డి,ముని,నరేష్‌రెడ్డి,కలుగోట్ల రామాంజనేయులు, చక్రపాణిరెడ్డి,మాలిక్‌బాష,కేశవ తదితరులు పాల్గొనా ్నరు.

ప్రణాళికాబద్ధతతోనే సిబీఎస్ఈలో నూరు శాతం ఫలితాలు

నూతన ఒరవడికి శ్రీకారం : శ్లోకా పాఠశాల చైర్మన్ సూదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి

నందికొట్కూరు,మే 14,ప్రభాతవార్త: ప్రణాళికాబద్ధతతోనే సిబీఎస్ఈ పదవ తరగతి ఫలితాల్లో నూరు శాతం ఉత్తీర్ణత సాధించామని, ఈ ఫలితాలతో నందికొట్కూరు ప్రాంతంలో సిబీఎస్ఈ విద్యా విధానంలో ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టామని శ్లోకా పాఠశాల చైర్మన్ సూదిరెడ్డి శ్రీధర్‌రెడ్డి అన్నారు. సిబిఎస్ఈ పదవ తరగతి పరీక్షల ఫలితాలు ప్రకటించిన నేపథ్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ శ్లోకా పాఠశాల విద్యార్థులు 28 మంది సిబిఎస్ఈ పదవ తరగతి పరీక్షలు రాసి 28 మంది ఉత్తీర్ణత సాధించారన్నారు. అందులో 20 మంది విద్యార్థులకు 85శాతం పైగా మార్కులు వచ్చాయన్నారు. 500 మార్కులకు గానూ తమ పాఠశాల విద్యార్థులకు 485, 482, 480, 476, 475 మార్కులు సాధించారన్నారు. ప్రతిభ చూపిన విద్యార్థులను, సంబంధిత ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. సిబీఎస్ఈ విద్యా విధానం ఈ ప్రాంత వాసులకు అందుబాటులోకి తేవాలనే ఉద్దేశ్యంతోనే పాఠశాల స్థాపించి మంచి ఫలితాలు సాధించామన్నారు. అదేవిధంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్లు శ్రీదేవి, కవితారెడ్డిలు అభినందించారు.

ఆర్టీసిని రక్షించుకుందాం.... కాపాడుకుందాం...

ఽనంద్యాల విద్య, మే 14, ప్రభాతవార్తః ఆర్టీసి అంటే మీది మాది మనందరిది అని దానిని ప్రయాణికులకు అవసరార్థం వారి సేవలో ఆర్టీసి సిబ్బంది వ్యవహరించాలని నంద్యాల జిల్లా ప్రజారవాణా అధికారి రజియా సుల్తానా పేర్కొన్నారు. మంగళవారం ఆర్టీసి డిపో నందు హేవి డ్రైవింగ్ లైసెన్స్ స్కూల్‌లో 21వ బ్యాచ్ ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈబ్యాచ్‌లో డ్రైవింగ్ లైసెన్స్ తీసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈసందర ్భంగా ఆమె మాట్లాడుతూ ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానానికి చేర్చే విధిలో డ్రైవర్లు అ ప్రమత్తంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆర్టీసిలో ప్రయాణించే ప్రయాణికుల సంక్షేమానికి వారిని గమ్యస్థానాల్లో చేర్చేందుకు డ్రైవర్లే కీలకపాత్ర పోషించాలని ఏమాత్రంగా ఆజాగ్రత్తగా అప్రమ్తంగా వ్యవహరించిన బస్సులో వున్నర ప్రయాణికులు ఇబ్బందులు పడతారన్నారు. వారికి రహదారి సూత్రాలు వివరించారు. ఈకార్యక్రమంలో డిపో మేనేజరు గంగాధర్‌రావు, అసిస్టెంట్ మేనేజరు మద్దిలేటి నాయుడు, స్టేషన్ మేనేజరు తిమ్మయ్య పలువురు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆర్థిక మంత్రి బుగ్గన పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు

బేతంచెర్ల,మే14,ప్రభాతవార్త: సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా 13వ తేదిన స్వతంత్ర అభ్యర్థి పి.ఎన్.బాబును వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ కులం పేరుతో దూషించి తన అనుచరులతో వాహనం పై దాడి చేయించాడని పిఎన్ బాబు ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారులు మంగళవారం తెలిపారు. వివరాల మేరకు పిఎన్ బాబు ఓటింగ్ సరళిని పర్యవేక్షించడంలో భాగంగా పట్టణంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల మెయిన్(చిన్న హైస్కూల్)లో పోలింగ్ బూత్‌ల వద్దకు వెళ్లేందుకు సమీపంలో ఉన్న పోలీస్ క్వార్టర్స్ స్థలంలో వాహనం నిలిపి ఉండడం జరిగింది. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి అనుచరులు గూని నాగరాజు, గూని నాగేశ్వరరావులతోపాటు మరో 30 మంది కులం పేరుతో దూషించి వాహనం పై రాడ్లతో, కట్టెలతో దాడి చేసి అద్దాలు పగలగొట్టారని పిఎన్ బాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసినట్లు పోలీస్ అధికారులు తెలిపారు.

బుగ్గన అరాచకాల పై ప్రజా తిరుగుబాటుకు నిదర్శనమే

అత్యధిక ఓటింగ్ శాతం నమోదు

- నియోజకవర్గంలో తాగునీరు ఇతర హామీలను అధికారంలోకి వచ్చిన వెంటనే నెరవేరుస్తాం

- ఓటింగ్‌కు తరలివచ్చిన వృద్దులు,యువత,మహిళ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపిన కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి

బేతంచెర్ల,మే14,ప్రభాతవార్త: రాష్ట్రంలో 13వ తేదిన జరిగిన ఎన్నికల్లో రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ అరాచకం పై, నియోజకవర్గంలో బుగ్గన రాజేంద్రనాథ్ అరాచకం పై ప్రజా తిరుగుబాటుకు నిదర్శనమే అత్యధికంగా నమోదైన ఓటింగ్ శాతమని దోన్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోట్ల జయసూర్యప్రకాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం ఐదేళ్లపాటు కొనసాగించిన అరాచకత్వానికి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పారన్నారు. ఖచ్చితంగా కూటమి అధికారం చేపట్టబోతుందని ఆయన అన్నారు. అలాగే నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్ చేసిన అరాచకాలను భరించిన ప్రజలు ఓటు రూపంలో 13వ తేదిన తిరుగుబాటు చేశారని ఆయన అన్నారు. జూన్ 4వ తేదిన రాష్ట్రంతోపాటు నియోజకవర్గంలో విజయం సాధించబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ విజయానికి కృషి చేసిన నాయకులు, కార్యకర్తలతోపాటు అత్యధికంగా తరలివచ్చి ఓటుతో మద్దతు తెలిపిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన తాగునీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. అలాగే ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని ఆయన అన్నారు. ఇక ఎన్నికల ప్రచారంలో కెఇ, కోట్ల కుటుంబాలు ఫ్యాక్షన్ రాజకీయం చేస్తాయన్నా వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుగ్గన రాజేంద్రనాథ్ సాక్ష్యాత్తూ పోలింగ్ రోజునే స్వతంత్ర అభ్యర్థి పిఎన్ బాబు పై దాడి చేసి వాహనాన్ని ధ్వంసం చేసి కులం పేరుతో దూషించడం ఫ్యాక్షనిజమ్ కాదా అని ఆయన ప్రశ్నించారు. తాము ఫ్యాక్షనిస్టులంకాదని ఎవరు ఫ్యాక్షనిస్టులో ప్రజలకు తెలుస్తుందన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రతి వ్యాపారి తన వ్యాపార కార్యకలాపాలను స్వేచ్ఛగా నిర్వహించుకోవచ్చన్నారు. ఇక ఎవరి అరాచకాలు కొనసాగబోవని ఆయన అన్నారు. పిఎన్ బాబు పై దాడికి పాల్పడిన మంత్రి బుగ్గనను వెంటనే అరెస్ట్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఆయనతోపాటు టీడీపీ మండల అధ్యక్షులు యల్ల నాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి, యువనాయకురాలు కోట్ల చిత్రారెడ్డి, కోట్ల గిరిధర్‌రెడ్డి, సీనియర్ నాయకులు పోలూరు రాఘవరెడ్డి, తిరుమలేష్ చౌదరి, ఉన్నం చంద్రశేఖర్, సోమశేఖర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పెద్దకడుబూరు మండలంలో భారీగా పోలింగ్ నమోదు..

:- గెలుపుపై లెక్కలు వేసుకుంటున్న వైసిపి,టిడిపి పార్టీలు

:- మహిళా ఓటర్ల వైపే అందరి చూపు

పెద్దకడుబూరు,మే 14,ప్రభాతవార్త : గత రెండు నెలలుగా కొనసాగుతున్న రాజకీయ నేతల హడావుడికి తెరపడింది. మండలంలో ప్రశాంతంగా ఎన్నికలు జరగడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు. ఇప్పుడు ప్రధాన పార్టీ నాయకులు ఇళ్లల్లో కూర్చుని బూతుల వారిగా పోలింగ్ సరళిపై తమ పార్టీ అభ్యర్థుల గెలుపుపై ఎవరి లెక్కలు వారు వేసుకునే పనిలో నిమగ్నమయ్యారు. పెద్దకడుబూరు మండలంలో భారీగా పోలింగ్ నమోదైంది. మండలం మొత్తం 85.59శాతం పోలింగ్ నమోదు అయినట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. ఇందులో అత్యధికంగా పులికనుమ గ్రామంలో 95శాతం పోలింగ్ నమోదైంది. మండలంలో మొత్తం ఓటర్లు 45,820మంది వున్నారు. ఇందులో 39,216మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. పురుషులు 19,654మంది,స్త్రీలు 19,560మంది ఓటు వేశారు. దీంతో మండలంలో అందరి చూపు మహిళా ఓటర్లవైపే ఉంది. మహిళలు ఏ పార్టీ వైపు మొగ్గు చూపారు అన్న చర్చ గ్రామాల్లో జోరుగా జరుగుతుంది. అలాగే యువకులు కూడా ఏ పార్టీకి పట్టం కట్టారోనని చర్చించుకుంటున్నారు. ప్రధాన పార్టీలలో వైసిపి,టిడిపి నేతలు తమ అభ్యర్థికి ఎక్కువ ఓట్లు పోలయ్యాయని ఒక పార్టీ లేదు లేదు మా అభ్యర్థికి ఎక్కువ ఓట్లు పోలయ్యాయని మరో పార్టీ అంచనాలు వేసుకుంటున్నారు. గత ఎన్నికల్లో వైసిపి పార్టీకి పెద్దకడుబూరు మండలం నుండి దాదాపు 10వేల మెజార్టీ వచ్చింది. ఈసారి మెజార్టీ ఏ పార్టీ వైపు పోయిందోనని నేతలు మల్లగుల్లలు పడుతున్నారు. మండలంలో జరిగిన పోలింగ్‌పై గ్రామాల్లో బూతుల వారిగా ఏ పార్టీకి ఎన్ని ఓట్లు పడ్డాయోనని తెలుసుకోవాలంటే మరికొన్ని రోజులు ఆగాల్సిందే..

ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతిఒక్కరికి ధన్యవాదాలు

:- ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి

ఆలూరు,మే 14,ప్రభాతవార్త : ఆలూరు నియోజకవర్గంలో ఓటు హక్కు వినియోగించుకున్న ప్రతి ఒక్కరికి ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బుసినే విరుపాక్షి పేరుపేరున ధన్యవాదాలు తెలియజేశారు. మంగళవారం ఆయన చరవాణిలో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలలో ఓటు వేసిన అవ్వ,తాతలు, పెద్దలు, మహిళలు, పురుషులు, యువతకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో జగనన్న స్వర్ణయుగం మరోసారి రాబోతుందన్నారు. నియోజకవర్గంలో వైసిపి ప్రభంజనం కొనసాగుతుందని తెలిపారు. సంక్షేమ పథకాలు అందించే నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి వస్తుందనే అక్కసుతోనే దాడులు

:- టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ

ఆదోని,మే 14,ప్రభాతవార్త : రాష్ట్రంలో తెదేపా అధికారంలోకి వస్తుందనే అక్కసుతోనే పోలింగ్ జరిగాక కూడా వైకాపా రౌడీలు దాడులు చేయడం జరిగిందని టిడిపి రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి గుడిసె ఆది కృష్ణమ్మ మండిపడ్డారు. మంగళవారం ఆమె మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ ఎన్ని చర్యలు తీసుకుంటున్నా వైసిపి నేతల్లో మాత్రం మార్పు రావడం లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మొన్న(సోమవారం) జరిగిన పోలింగ్‌లో వైసిపి పలు కుట్రలు పన్నిందని పలు జిల్లాల్లో అల్లర్లకు పెద్దఎత్తున పాల్పడిందన్నారు. మంగళవారం ఈవిఎం స్ట్రాంగ్ రూంల వద్ద పలు అవకతవకలకు ప్లాన్ చేసినట్లు సమాచారం ఉందని స్ట్రాంగ్ రూంల వద్ద భద్రతగా ఉన్న తెదేపా నేతలపై వైసిపి నేతలు దాడులకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాజాగా చంద్రగిరి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నానిపై వైసిపి నేతలు హత్యాయత్నానికి పాల్పడ్డారని హత్యాయత్నానికి పాల్పడిన వైసిపి నాయకులను వెంటనే అరెస్టు చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

రెండోసారి కూడా జగన్ సీఎం కావడం ఖాయం... ; ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి

ఆదోనిలీగల్, మే14, ప్రభాతవార్త: భారీ స్థాయిలో ఓటర్లు వచ్చి తమ ఓటుహక్కును వినియోగించుకున్నారని, పరిస్థితిని బట్టి చూస్తేనే రెండోసారి కూడా జగన్‌మోహన్‌రెడ్డి సీఎం కావడం ఖాయమని వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే వై.సాయిప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం ఆయన తన స్వగృహంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఈనెల 13వ తేదీన జరిగిన ఓటింగ్‌కు ప్రజలు భారీ ఎత్తున వచ్చి వారి వారి ఓటుహక్కును వినియోగించుకున్నారన్నారు. అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఓటుహక్కు ఒక ఆయుధంలాంటిదన్నారు. వైఎస్సార్సీపీ పార్టీ 175 స్థానాల్లో కూడా 50 వేల మెజార్టీతోనే విజయం సాధించడం ఖాయమన్నారు. జగన్ ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే నిదర్శనమన్నారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్, నాయకులు కామాక్షి తిమ్మప్ప, మురళీరెడ్డి, కల్పవల్లి తదితరులు పాల్గొన్నారు.